తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
ఏప్రిల్ 9 2026
Follow :



## పేద విద్యార్థుల భవిష్యత్తుకు
# బలమైన అడుగు

**కూకట్‌పల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్త భవనం ప్రారంభం**



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 09(జనంసాక్షి ):** పేద విద్యార్థులు నాణ్యమైన విద్య కోసం నగరంలోని నాంపల్లికి వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్న రోజులలోనే కూకట్‌పల్లిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల అవసరాన్ని గుర్తించి పోరాడి సాధించానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాల మంజూరు అయినప్పటికీ ప్రారంభ దశలో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడటంతో, ఒక సంవత్సరం పాటు స్వంత నిధులు ఖర్చు చేసి బెంచీలు, అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఆనాడు ముందుచూపుతో తీసుకున్న నిర్ణయం నేడు ఫలితమిస్తూ, కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలంగాణలో అగ్రగామి విద్యాసంస్థలలో ఒకటిగా నిలిచిందని ఎమ్మెల్యే గర్వంగా చెప్పారు. అయితే జూనియర్, డిగ్రీ కళాశాలలు ఒకే క్యాంపస్‌లో కొనసాగుతుండటంతో స్థలం సరిపోక విద్యార్థులు, అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని పేర్కొన్నారు. కూకట్‌పల్లి హుడా ట్రక్ పార్క్ ప్రాంతంతో పాటు కేపీహెచ్బి, బాలనగర్ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములలో కనీసం నాలుగు ఎకరాలను డిగ్రీ లేదా జూనియర్ కళాశాలకు కేటాయించా లని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు అందుబాటు లో లేకపోయినా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్ ) నిధులతో భవనాల నిర్మాణానికి తాను కృషి చేస్తానని స్పష్టం చేశారు. భూమి కేటాయింపులో జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి చొరవ చూపాలని కోరారు. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనూ చౌదరి, అధికారులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ సంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రానికి, జిల్లాకు ఆదర్శంగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, సభిహ గౌసుద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అత్తాపూర్‌లో గంజాయి సేవిస్తున్న 8 మంది అరెస్ట్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 9 (జనంసాక్షి) :** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్డిపిఎస్ చట్టం కింద ఎండిన గంజాయిని అక్రమంగా సేవిస్తున్న 8 మందిని పోలీసులు గుర్తించి కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రధానంగా గంజాయి వినియోగం చట్టవిరుద్ధ కార్యకలాపాలు నేరంగా నమోదు చేయబడ్డాయి. ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపిన ప్రకారం, ఇంద్రానగర్, హసన్‌నగర్, ఎన్టీఆర్ నగర్, పాండురంగ నగర్ తదితర ప్రాంతాలకు చెందిన 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కొంతమంది అత్తాపూర్ రౌడీషీటర్లుగా కూడా నమోదై ఉండటం గమనార్హం. అరెస్టయిన వారిలో వ్యాపారులు, లేబర్లు, డ్రైవర్లు, ప్రైవేట్ ఉద్యోగులు ఉన్నారు. పోలీసులు వీరిపై ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో అత్తాపూర్ ప్రాంతంలో మాదకద్రవ్యాలపై పోలీసులు మరింత కఠిన చర్యలు చేపడుతున్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మొయినాబాద్, ఏప్రిల్ 09, జనంసాక్షి:** మొయినాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో మండలం మరియు మున్సిపాలిటీకి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 40 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 18,38,000 రూపాయల గల విలువైన చెక్కులను, అలాగే కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ పథకాల కింద 23 మంది లబ్ధిదారులకు రూ. 23లక్షల 2వేల 6 వందల 88 రూపాయల గల విలువైన చెక్కులను పంపిణీ చేసిన స్థానిక శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్,ముఖ్యమంత్రి సహాయనిధి అనే భావనతో మన ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం పనిచేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 40 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 18లక్షల 38వేల రూపాయల గల విలువైన చెక్కులను అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాల కింద 23 మంది లబ్ధిదారులకు రూ. 23 లక్షల2 వేల 6 వందల 88 రూపాయల గల విలువైన సహాయం అందించడం ద్వారా వారి కుటుంబాల్లో సంతోషాన్ని పంచుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ పథకాల ద్వారా లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో మరింత ముందుకు సాగాలని, సుఖసంతోషాలతో జీవించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సోనియా దర్శన్, ఎమ్మార్వో గౌతమ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొందుర్గు సంత 'తై బజార్' వేలం రూ.2.15 లక్షలకు దక్కించుకున్న మొద్దు యాదగిరి



**కొందుర్గు, ఏప్రిల్ (జనం సాక్షి):** కొందుర్గు గ్రామ పంచాయతీ పరిధిలోని స్థానిక సంతలో నిర్వహించే 'తై బజార్' వేలం గురువారం ఉత్సాహంగా సాగింది. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏడాది కాల పరిమితికి నిర్వహించి న ఈ వేలంలో మొద్దు యాదగిరి గరిష్టంగా రూ.2,15,100 (రెండు లక్షల పదిహేను వేల వంద రూపాయలు) పాడి హక్కును దక్కించుకున్నారు. వేలం ప్రక్రియలో మొత్తం 21 మంది సభ్యులు పాల్గొన్నారు. పోటాపోటీగా సాగిన వేలంలో ఉరడీ శివకుమార్ రూ.2,15,000 పలికి రెండవ స్థానంలో నిలిచారు. కేవలం వంద రూపాయల తేడాతో యాదగిరి వేలాన్ని సొంతం చేసుకోవడం విశేషం. నిబంధనల ప్రకారం ప్రతి సభ్యుడు రూ.6,000 డిపాజిట్ చెల్లించారు. గ్రామ సర్పంచ్ చౌదపురం ప్రభాకర్ అధ్యక్షతన ఈ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పంచాయతీ ఆదాయాన్ని పెంచేందుకు పారదర్శకంగా వేలం నిర్వహించామని, నిబంధనల ప్రకారం సంత నిర్వహణ సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి విజయ్ కుమార్ పాల్, పంచాయతీ కార్యదర్శి సురేఖ, ఉపసర్పంచ్ చిప్ప చందు, 14 మంది వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. వేలం గెలిచిన మొద్దు యాదగిరిని సర్పంచ్ ప్రభాకర్ మరియు పాలకవర్గం సన్మానించారు.

## భాజపా దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తోంది

- మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలను ఖండించిన భాజపా నాయకులు



**చేవెళ్ల, ఏప్రిల్ 09 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తోందని, భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్‌లను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో విశేష సేవలు అందించిన సంస్థలపై నిరాధార ఆరోపణ లు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ దేశభక్తి, సేవా భావంతో ఎన్నో దశాబ్దాలుగా సమాజానికి సేవలందిస్తున్నదని, అలాంటి సంస్థను రాజకీయ లాభాల కోసం లక్ష్యంగా చేసుకోవడం తగదని అన్నారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించే విధంగా, దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం నాయకులకు తగదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలను నివారించాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తోందని, ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతోందని తెలిపారు. దేశ ప్రజలు నిజానిజాలను బాగా అర్థం చేసుకునే స్థితిలో ఉన్నారని, ఇలాంటి వ్యాఖ్యలను వారు ఖండిస్తారని అన్నారు. ఇకపై జాతీయ భావజాలాన్ని దెబ్బతీసే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే భాజపా తరఫున తగిన రీతిలో ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు అశోక్ చంద్రశేఖర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి గణేశ్ పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు

**మౌలిక సదుపాయాల రూపకల్పనే లక్ష్యం: చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**



**శంకర్ పల్లి, ఏప్రిల్ 9 (జనంసాక్షి):** ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేయబడుతున్నట్లు ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మండలంలోని సంకేపల్లి లో 20 లక్షల మరియు మాసాని గూడ కు 20 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దశలవారీగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం అని అన్నారు. అంతేకాకుండా సీసీ రోడ్ల నిర్మాణ పానులలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాసాని గూడ సర్పంచ్ బద్రి అర్చన ప్రభు గౌడ్, ఉప సర్పంచ్,పట్లోళ్ల భూలక్ష్మమ్మ, మరియు సంకేపల్లి సర్పంచ్ దేశ్ పాండే శ్రీనివాస్,ఉప సర్పంచ్ రవీందర్ సాగర్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, కావలి గోపాల్, సంజీ సత్తయ్య, డి. ఈ లీల గణేష్, పంచాయతీ కార్యదర్శి హమీద్,ఆయా గ్రామాల వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంబర్‌పేటలో దారుణం



**అంబర్పేట్ ఏప్రిల్ 9 (జనంసాక్షి):** అంబర్‌పేటలోని అలీ కేఫ్ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టీజీఎస్ఆర్టీసి . కు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో పారిశుద్ధ్య కార్మికురాలు పుష్ప అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల సమాచారం ప్రకారం, విధి నిర్వహణలో ఉన్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బస్సు వేగంగా రావడంతో అదుపు తప్పి పుష్పను ఢీకొట్టిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రమాదం అనంతరం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. మృతురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అధ్వర్యంలో

## చలివేంద్రం ప్రారంభం

**యాచారం, (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామం లో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ వారి ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్ర యాణికుల దాహార్తిని తీర్చడా నికి ఏర్పాటు చేసిన ఈ చలివేం ద్రాన్ని యూత్ అధ్యక్షులు నూకం కృష్ణ ప్రారంభిం చారు. వేసవిలో దప్పిక తీర్చుకో వడానికి గ్రామస్తులు చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు నిట్టి బీరప్ప, నూకం శ్రీలత మహేందర్, యంజాల విజేత చంద్రకాంత్ గ్రామస్తులు తేల్ల మల్ల రవి, నర్రే శ్రీశైలం,ఎండి షాహిద్ పాల్గొన్నారు.



# ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే కూల్చివేస్తాం

- నార్సింగ్ సర్కిల్ డీసీ కృష్ణమోహన్ రెడ్డి
- నార్సింగి సర్కిల్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణలపై కఠిన చర్యలు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 9 (జనంసాక్షి):** నార్సింగి సర్కిల్ పరిధిలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి హెచ్చరించారు. ఆయన ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు, నార్సింగి లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. భారీ భద్రత నడుమ ఆర్కే గ్రాండ్ హోటల్ నుండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరకు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుండి వైఎస్ఆర్ విగ్రహం వరకు, అలాగే రాయల్ ఫంక్షన్ హాల్ నుండి నార్సింగి సర్కిల్ వరకు ఫుట్‌పాత్ రోడ్లపై ఉన్న ఆక్రమణలను జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ చర్యల్లో భాగంగా మొత్తం మూడు ప్రధాన ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి 137 ఫుట్‌పాత్, రోడ్డు ఆక్రమణలను తొలగించారు. ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడమే ఈ చర్యల లక్ష్యమని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆక్రమణలపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని డీసీ స్పష్టం చేశారు. మరో వైపు ఎలాంటి నోటీసుల జారీ చేయకుండా కూల్చివేతలపై పలువురు బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఫుట్‌పాత్ అక్రమాలకు చెక్

**ఫుట్ పాతుల ఆక్రమణలకు పై కఠిన చర్యలు తీసుకుంటాం**

**ట్రాఫిక్ 1 డీసీపీ అవినాష్ కుమార్ ఐపీఎస్**




**ముషీరాబాద్, ఏప్రిల్ 09 (జనంసాక్షి):** ఫుట్‌పాత్ లపై అక్రమాలకు చెక్ పెట్టే దిశగా అధికారుల కఠిన చర్యలు ఉంటాయని, ట్రాఫిక్ 1 డీసీపీ అవినాష్ కుమార్ చెప్పారు. రోప్ డ్రైవ్ లో భాగంగా ఈ ఆక్రమణలను తొలగించడం కొనసాగుతున్నాయి అని అన్నారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్, ఆర్.టి సి క్రాస్ రోడ్డు ప్రాంతంలో రోప్ డ్రైవ్ లో భాగంగా రోడ్డుకు ఇరు వైపుల జిహెచ్ఎంసి అధికారులు, ట్రాఫిక్ పోలీస్ ల ఆధ్వర్యంలో భారీ క్లీనప్ డ్రైవ్ నిర్వహించారు. ఫుట్‌పాత్ లను అక్రమంగా ఆక్రమించి, షాపుల కోసం ఏర్పాటు చేసిన డబ్బాలు, తాత్కాలిక నిర్మాణాలను పూర్తిగా తొలగించారు. ఈసందర్భంగా ట్రాఫిక్ 1 డీసీపీ అవినాష్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ పాదచారుల భద్రత, ట్రాఫిక్ ఇబ్బందులు నివారించడానికి ఈ తొలగింపు చర్యలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా ఫుట్ పాత్ అక్రమణల గురించి అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్, చిక్కడపల్లి, ఉస్మానియా యూనివర్సిటీ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌కు నూతన బస్‌స్టాండ్

**ఉప్పల్ ఏప్రిల్ 09 (జనంసాక్షి):** ఉప్పల్ ప్రాంత ప్రజలకు శుభవార్త. రూ. 3.20 కోట్ల వ్యయంతో ఉప్పల్‌లో ఆధునిక సదుపాయాలతో నూతన బస్‌స్టాండ్ నిర్మాణానికి కార్యాచరణ సిద్ధమైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ , టీజీఎస్ఆర్టీసి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నిర్మాణ కార్యాలు చేపట్టనున్నట్లు సమాచారం. ప్రయాణికుల కోసం విశాలమైన నిరీక్షణ మండపం, స్వచ్ఛమైన త్రాగునీరు, శుచిగృహాలు, వాహన నిల్వ స్థలాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రస్తుతం ఉప్పల్‌లో సరైన బస్‌స్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నూతన బస్‌స్టాండ్ నిర్మాణంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ నిర్మాణం పూర్తయిన అనంతరం ఉప్పల్ ప్రాంత రవాణా సౌకర్యాలు మరింత అభివృద్ధి చెందనున్నాయి.

# నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

- సీఎంఆర్ఎఫ్ ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- మంచాల మండలానికి 32 మంది లబ్ధిదారులకు రూ. 12,23,000ల విలువైన చెక్కులు మంజూరు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 9(జనంసాక్షి):** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని దానిని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంచాల మండలానికి తాజాగా 32 మంది లబ్ధిదారులకు రూ 12,23,000ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా గురువారం రోజున వాటిని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు అనేక రకాల పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు లబ్ది చేకూర్చుతుందని అన్నారు. ప్రమాదాల వల్ల అనారోగ్యం వల్ల ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న వారు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని సాయాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, మార సురేష్, వస్పరి కుమార్, దాసరమోని అశోక్, రాజేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో కుళ్లిన దేహంతో లభ్యం

## అనుమానాస్పద మృతి కలకలం

**ఉప్పల్, 09 (జనంసాక్షి):** ఉప్పల్ పరిధిలోని బీర్పగడ్డ శ్మశానవాటిక సమీపంలో అనుమానాస్పద పరిస్థితుల్లో ఒక వ్యక్తి మృతదేహం లభించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పరిసర ప్రాంత ప్రజలు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండటంతో, ఈ ఘటన కొన్ని రోజుల క్రితమే జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు సుమారు 35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండవచ్చని ప్రాథమిక అంచనా. శరీరంపై గాయాలున్నాయా అనే కోణంలో కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. ప్రాథమికంగా అనుమానాస్పద మృతిగా భావించిన పోలీసులు, హత్య కోణంలోనూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా దృశ్యాలను సేకరిస్తున్నారు. అలాగే మృతుడి గుర్తింపు కోసం స్థానిక పోలీస్ స్టేషన్లకు సమాచారం పంపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల అసలు కారణం వెల్లడయ్యే అవకాశముందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు విభాగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉచితవైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**బోడుప్పల్ ఏఎంవోహెచ్ చైతన్య కుమార్ పిలుపు**

**బోడుప్పల్ (జనంసాక్షి):** ఉచితవైద్యశిబిరాలను మురికివాడల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బోడుప్పల్ సర్కిల్ ఏఎంవో హెచ్ డాక్టర్ చైతన్య కుమార్ పిలుపునిచ్చారు. ఆయన గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా 35వ రోజు బోడుప సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ నగర్, బోడుప్పల్ కార్యాలయం, కమల హాస్పిటల్ ప్రాంగణాల యందు హెల్త్ క్యాంపులను కేకేశ్వర హాస్పిటల్, యు పి హెచ్సి బోడుప్పల్, కమల హాస్పిటల్ పీర్జాదిగూడ డాక్టర్ల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ ఏఎంవో" హెచ్ డాక్టర్ చైతన్య కుమార్ మాట్లాడుతూ.. ప్రజలందరూ వచ్చే మాన్సూన్ కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయకుండా స్వచ్ఛ ఆటోలకు మాత్రమే అందించాలని సూచించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని ప్రతిరోజు విస్తృతంగా నిర్వహి



స్తున్నామని వెల్లడించారు. దోమల నివారణకోసం షెడ్యూల్ ప్రకారం చెరువుల్లో ఆయిల్ బాల్స్ యడం, మనాథన్ ఆయిల్ స్ప్రే చేయించడం, ఇంటింటికి వెళ్లి దోమల నివారణ మంగులు పిచికారి చేయించడం ఫాగింగ్ వంటి కార్యక్రమాలనునిరంతం చేపడుతున్నామని తెలిపారు. అంతేకాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. వైద్యపరీక్షలు చేయించుకున్న ప్రజలకు తమ విలువైన సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు మందులని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి కేవి నరేష ఏఎన్ఎంలు సంధ్యారాణి, సుజాత, నాగమణి, ఉషాలతో పాటు కార్పొరేషన్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. కారి డాక్టర్ కె.వి. నరేష్.సర్కిల్ డి.ఈ.జాహ్నవి శశాంక.ఏ. ఈ.మహేష్,ఎస్సై ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటిని గ్రామాలకు సరఫరా చెయ్యాలి

- 15 రోజులుగా గ్రామాలకు నీళ్లు అందడం లేదు
- పాలన గాలికి వదిలేసినా ప్రభుత్వం
- మంచాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్



**ఇబ్రహీంపట్నం,(జనంసాక్షి):** మంచాల మండలం లోని గ్రామలకు నీళ్లు 15 రోజులు రాకుంటే ఎలా అని ఈ ప్రభుత్వం ప్రజలను గాలికి వది లేసిందని బి ఆర్ ఎస్ మంచాల మండల అధ్యక్షులు చీరాల రమేష్ బీజేపీ జిల్లా నాయకులు పాండాల జంగయ్య అన్నారు. ఆరుట్ల గ్రామం లో సర్పంచ్ మానుపటి శోభకుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు లతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల రోజులుగా మిషన్ భగీరత నీళ్ళు మంచాల మండలం లోని గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. వెంటనే ఇట్టి విషయాన్నీ సీరియస్ గా తీసుకోకుంటే మండలం కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నూతన గంటి శేఖర్ , చిందం రఘుపతి, వార్డు సభ్యులు మంద మాధవి, మోహన్ రెడ్డి, మంకు మమతా వినోద్ , మొర్రి ఐలయ్యపద్మ , పాల్గొన్నారు.

## కిస్మత్పూర్‌లో 19న హిందూ మహాసమ్మేళనం



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** కిస్మత్పూర్‌లో ఈ నెల 19న హిందూ మహాసమ్మేళనం నిర్వహించనున్నట్లు హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు మాజీ శాసన మండలి చైర్మన్ కె.స్వామి గౌడ్ తెలిపారు. గురువారం హనుమాన్ దేవాలయంలో కమిటీ అధ్యక్షుడు అన్నపురెడ్డి మాధవరెడ్డితో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. సాయంత్రం 5 గంటలకు కిస్మత్పూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో కార్యక్రమం ప్రారంభమవుతుందని, ముఖ్య అతిథులుగా శివ రుద్ర సాధువు, శాలివాహన పండరినాథ్, సుధారాణి హాజరవుతారని చెప్పారు. ప్రసంగాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి కిస్మత్పూర్, దర్గా ఖలీజ్ ఖాన్, హిమాయత్ సాగర్ ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో నర్సింగరావు, స్వామి, విఠలయ్య, దశరథ్, జి. వెంకటేష్, రామచంద్రారెడ్డి, దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్, నీరుడు పవన్ సాయి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

### భద్రేశ్వర జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

### బీవీజీ ఫౌండేషన్ చైర్ పర్సన్ సునీత సంపత్

**తాండూరు (జనంసాక్షి):** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని బీవీజీ ఫౌండేషన్ చైర్ పర్సన్ సునీత సంపత్ పేర్కొన్నారు. శ్రీ బావిగిభద్రేశ్వరుని జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం భద్రేశ్వర దేవాలయం లో బీవీజీ ఫౌండేషన్ చైర్ పర్సన్ సునీత సంపత్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతర మహోత్సవ ఫెస్టివల్ చైర్మన్ మహేష్ మరియు కమిటీ సభ్యులు, వీరశైవ సమాజం పెద్దలు, అక్కమా దేవి భజన మండలి మహిళల సభ్యులు,వీరశైవ యువదల్ సభ్యులు పాల్గొని సునీత సంపత్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునీత సంపత్ మాట్లాడుతూ జాతర మహోత్సవ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని భద్రేశ్వరుని ఆశీర్వాదంతో తాండూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఇంత ఘనంగా నిర్వహిస్తున్న జాతర ఫెస్టివల్ కమిటీ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.




## ఖమ్మంలో కేవిఎం వెంకట్‌కు ఘన సన్మానం



**తాండూరు (జనంసాక్షి):** వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన డాక్యుమెంటరీ చిత్రంలో నటించిన తాండూరు ప్రాంతానికి చెందిన కేవిఎం వెంకట్‌కు ఖమ్మంలో ఘన సన్మానించారు. ఖమ్మం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భక్త రామదాసు ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి (డిఎఫ్.ఓ) జానకమ్మ డైరెక్టర్ వేముగంటి చేతుల మీదుగా శాలువాతో సన్మానించి ప్రశంస పత్రం అందజేశారు.పర్యావరణ పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ వనజీవి రామయ్య దంపతుల జీవిత విశేషాలపై రూపొందించిన ఈ డాక్యుమెంటరీ చిత్రానికి తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డు లభించడం విశేషం.ఈ చిత్రంలో కవయిత్రి, మొల్ల కళావేదిక ఫౌండర్ అధ్యక్షులు కేవిఎం వెంకట్, వనజీవి రామయ్య తండ్రి పాత్రలో నటించి ప్రశంసలు అందుకున్నారు. చిత్ర ప్రదర్శన అనంతరం నిర్వహించిన విజయోత్సవ సభలో రామయ్య కుటుంబ సభ్యులు, ఖమ్మం ప్రజలు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, వనజీవి రామయ్య ధర్మపత్ని జానకమ్మ, డైరెక్టర్ వేముగంటి, సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్ రచయిత దాసరి కళారంగా, సురేష్ కుమార్ ,తలారి అంజి, చంద్రశేఖర్, నిర్మాత నరేష్ కుమార్ ప్రజాపతి, ఖమ్మం మేయర్ తదితరులు పాల్గొన్నారు.

## మొండోని రాయి తండాలో ఆధ్యాత్మిక సేవ భక్తి భావంతో ముందుకు అంజయ్య యాదవ్

### హనుమాన్ దేవాలయ నిర్మాణానికి రూ.50,000 విరాళం



**ఫరూఖ్ నగర్ (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం మొండోని రాయి తండా గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ హనుమాన్ దేవాలయానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రూ.50,000 విరాళాన్ని అందజేశారు. గ్రామ ప్రజల విజ్ఞప్తికి స్పందించిన ఆయన, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడుతుందని తెలిపారు. దేవాలయం నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని ఆకాంక్షిస్తూ, గ్రామ ప్రజల ఐక్యతకు ఇది ఒక ప్రతీకగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు అంజయ్య యాదవ్ సేవలను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయం నిర్మాణానికి ఆయన అందించిన సహాయం గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

## ప్రజా నాయకుడు నర్రా రాఘవరెడ్డి

**ముషం నరహరి**



**హయత్ నగర్, ఏప్రిల్ 9 (జనంసాక్షి):** సిఐటియు ఆఫీస్ ఆర్టీసీ డిపో హయత్ నగర్ ఆఫీసు వద్ద హయత్ నగర్ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ నర్రా రాఘవరెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా సిపిఎం సర్కిల్ కమిటీ సభ్యుడు ఎం నరహరి హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం నరహరి మాట్లాడుతూ నర్రా రాఘవరెడ్డి ప్రజల మనిషి అని, నిత్యం ప్రజలతో మమేకమై, ప్రజల బాధలను తన బాధలుగా చూసేవాడని అన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కొరకు నిరంతరం పోరేవాడేవాడని ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ప్రజా తంత్ర ఉద్యమానికి ఎనలేని సేవ చేశాడని కొనియాడారు. వారు ప్రజా సమస్యలు అసెంబ్లీలో చర్చించే సందర్భంగా క్లిష్టమైన సమస్యను సైతం సామెతలు, తో చలోక్తులతో, వివరించి శాసనసభకు అర్థం చేయించి వారి సమస్యల పరిష్కారంలో ముందుండేవాడని తెలియజేశారు. వారి మరణం ప్రజలకు, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కు తీరనిలోటని ఈ సందర్భ ంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ కమిటీ సభ్యుడు బిట్రా మూర్తి, శాఖ కార్యదర్శి పబ్బు సత్యనారాయణ, నాయిని శ్రీనివాస్, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ

### పోషణ్ పక్వాడ కార్యక్రమానికి పోస్టర్ ఆవిష్కరణ




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** మహిళా, శిశు, దివ్యాంగుల ,వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లాలోని కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, జిల్లా సంక్షేమ అధికారి శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. అలాగే ఏప్రిల్ 9 నుంచి 23 వరకు నిర్వహించనున్న పోషణ్ పక్వాడ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ కుత్బుల్లాపూర్, సూపర్వైజర్లు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# నీటిపారుదల మంత్రి ఆదేశాలతో కుమ్మరి కుంట, బాతుల చెరువులను పరిశీలించిన అధికారులు



**హయత్ నగర్, (జనంసాక్షి):** ఉమ్మడి హయత్ నగర్‌లోని ఉన్న కుమ్మరి కుంట, బాతుల చెరువుల అభివృద్ధి కొరకై టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈ ఈ రామకృష్ణ సందర్శించారు. కుమ్మరి కుంట కట్టపైన రోడ్డు నిర్మాణ, సాహెబ్ నగర్ వెళ్లే దారిలో తూముపై బ్రిడ్జ్ నిర్మాణం, కుమ్మరి కుంట చుట్టూ సుందరీకరణ ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుకు చేస్తామని వారు తెలిపారు. బాతుల చెరువు కట్టపై వెడల్పు చేసి వాకింగ్ ట్రాకు, పార్కు, రిటర్నింగ్ వాళ్లు, రజక సోదరులకు దోబీ ఘాట్ ని ఏర్పాటు చేస్తామని అధికారులు తెలియజేశారు. దీనికి సంబంధించిన సర్వే నిర్వహించి పూర్తి నివేదికను మంత్రి కి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి కుంట, బాతులు చెరువు చుట్టుపక్కల కాలనీవాసులు, రజక సోదరులు పాల్గొన్నారు.

# కౌకుంట్ల గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధం ఏకగ్రీవ తీర్మానం

**చేవెళ్ల, (జనంసాక్షి):** చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామం లో గురువారం నాడు మహిళా సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం, గ్రామ సర్పంచ్, సెక్రటరీ అధ్యక్షతన బెల్ట్ షాపుల నిర్మూలనకు ఏక గ్రీవ తీర్మానం చేశారు. బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్యం లభించడం వల్లన ప్రజలు అనేక రకాల సమస్యలు ఎదురవుతున్నాయని, చాలా మంది ప్రాణాలు సైతం కోల్పోయారని, చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయాన్నారు. అందువల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంగించిన అమ్మిన వారిపై లక్ష రూపాయల జరిమానా, కొన్న వారిపై 50వేల రూపాయల జరిమానా పట్టించినకీ పది వెల రూపాయల పారిదోషకం ఇస్తామన్నారు. ఈ నిర్ణయానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి, సెక్రటరీ సునీత, పాలక వర్గం సభ్యులు, యువజన సంఘాల సభ్యులు మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేపిహెచ్బి పోలీసుల ఆధ్వర్యంలో భారీ అవగాహన సదస్సు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 09 (జనంసాక్షి):** కేపిహెచ్బి పరిధిలోని ఇన్నోమాటిక్స్ రీసెర్చ్ ల్యాబ్ వద్ద కేపిహెచ్బి పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ అవగాహన, రోడ్ సేఫ్టీ, నార్కోటిక్స్ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సుమారు 400 మంది విద్యార్థులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. సదస్సులో సైబర్ నేరాల నుండి రక్షణ మార్గాలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు యువతలో చైతన్యం పెంపొందించేలా సందేశాలు ఇచ్చారు. విద్యార్థుల చురుకైన స్పందనతో కార్యక్రమం విజయవంతంగా నిలిచిందని అధికారులు తెలిపారు.



# సామాన్య ప్రజలు శ్రమజీవులు ఇచ్చే స్వచ్ఛంద

- విరాళాలే మా పోరాటాలకు ప్రాణవాయువు
- పోరాటాల సీపీఐ కి చేయూతనివ్వండి
- ఆందోజు రవీంద్ర చారి, సామిడి శేఖర్ రెడ్డి

**హయత్ నగర్, ఏప్రిల్ 9 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో గురువారం హైకోర్టు కాలనీ డివిజన్ పరిధిలోని రైతుబజార్‌లో పోరాటాల సీపీఐకి చేయూతనివ్వండి అనే నినాదంతో ఇంటింటి సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి హాజరై, చిరు వ్యాపారులు, సామాన్య ప్రజల నుండి విరాళాలు సేకరించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు కేవలం పేద, బడుగు, బలహీన వర్గాల పక్షానే నిలబడి పోరాడుతోందని వారు గుర్తుచేశారు. ఎర్రజెండా ఉద్యమాలకు బడా కార్పొరేట్ల నిధులు ఉండవని, కేవలం సామాన్య ప్రజలు, శ్రమజీవులు ఇచ్చే స్వచ్ఛంద విరాళాలే ఈ పోరాటాలకు ప్రాణవాయువు అని వారు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నిరుపేదల హక్కుల కోసం నిరంతరం వీధుల్లో ఉండి పోరాడే సీపీఐకి ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఆర్థిక సాయం అందించి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల




కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, మండల సహాయ కార్యదర్శులు కర్నె సుజాత, మర్రి శోభన్, హైకోర్టు కాలనీ డివిజన్ కార్యదర్శి చెంది వెంకట్, అధ్యక్షులు గోల్కొండ నాగరాజు, ఏఐటీయూసీ హయత్ నగర్ మండల కార్యదర్శి పట్టేటి శేఖర్, ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ హయత్నగర్ మండల కార్యదర్శి కొప్పుల సరిత, డివిజన్ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు సౌజన్య, సుమతి, శివ జ్యోతి, యమున, సౌజన్య, సుజాత, కళ్యాణి, కవిత, నాగేష్, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఎంబీఏ, ఎంసీఏ, కె ఎల్ యూనివర్సిటీల మోడల్ ప్రవేశ పరీక్ష నిర్వహణ



**హయత్ నగర్, (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీకళాశాల లో డిగ్రీ మూడవ సంవత్సరం విద్యార్థుల కోసం మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ కోర్సెస్ కోసం టీజీ ఐసెట్ పరీక్ష అవగాహన కార్యక్రమాన్ని కళాశాల కెరీర్ గైడెన్స్ ప్లేస్మెంట్ సెల్ ఇంగ్లిష్ విభాగం, కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్, మ్యాథమెటిక్స్ విభాగాల సహకారంతో నిర్వహించారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకై మోడల్ ప్రవేశ ఈ పరీక్ష, విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలు, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఉన్నత విద్య, కెరీర్ అవకాశాలకు మొత్తం అకాడెమిక్ సన్నద్ధతను అంచనా వేయడానికి ఉద్దేశించబడింది. కేఎల్ యూనివర్సిటీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఎంబీఏ, ఎంసీఏ తన విద్యా, ప్లేస్‌మెంట్ కార్యక్రమాల్లో భాగంగా వివిధ ప్రవేశ పరీక్షలు, ఆప్టిట్యూడ్-బేస్డ్ మోడల్ పరీక్షను నిర్వహించామని, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.మక్ల, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ శారద, ఎన్.బాల, డాక్టర్ ధనరాజ్, డాక్టర్ ఏ .దుర్గా ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మె



**వికారాబాద్ (జనంసాక్షి):** విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మె రెండో రోజుకు చేరుకున్నట్లు జిల్లా విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మహేష్ , కన్వీనర్ బుచ్చి రెడ్డి తెలిపారు. గురువారం వికారాబాద్ డివిజన్ కార్యాలయం ముందు రెండవ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె విరమ ణ చేసేది లేదని వారు ప్రభుత్వానికి, యజమాన్యానికి హెచ్చరించారు. విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం యజమాన్యం మొండి వైఖరి విడి చర్చలు జరిపి విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు తెలిపారు. కావున విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులం దరికీ ఒకే రూల్స్ అది ఏపీఎస్ఈబి రూలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు . 2026 పీఆర్సీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ,అక్తర్ అలి, బాల్ రాజు, సుబన్, వెంకటయ్య ,అశోక్, కిరణ్, సురేష్ , దేవమ్మ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# డాన్స్ మాస్టర్ అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు (జనంసాక్షి):** డాన్స్ మాస్టర్ అశోక్ కుటుంబాన్ని ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఇటివల డాన్స్ మాస్టర్ అశోక్ గుండెపోటుతో మృతి చెందిన సంఘటన తెలిసింది.గురువారం తాండూరు పట్టణంలో ని డాన్స్ మాస్టర్ అశోక్ కుటుంబానికి ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, వార్డు కౌన్సిలర్ ఎల్లప్ప తో కలిసి వేల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాన్స్ మాస్టర్ అశోక్ మృతిచెందడం అత్యంత బాధాకరమన్నారు.కళా రంగంలో తాండూరుకు అశోక్ మాస్టర్ చేసిన సేవలు మరువలేనివి అన్నారు.అశోక్ మాస్టర్ కుమారునికి ఆర్బిఓఎల్ లో ఉద్యోగ అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అశోక్ మాస్టర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, జుబెర్ లాల ,మర్యాద రామకృష్ణ, శ్రీకాంత్,తోపాటు తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి:సర్పంచ్

త్రాగునీటి బోరు ప్రారంభం

**బొంరాస్ పేట, (జనంసాక్షి):** గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని మేడిచెట్టుతండా సర్పంచ్ రవి నాయక్ అన్నారు.గురువారం గ్రామంలో వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా వేసిన బోరు మోటర్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాజు నాయక్, తండావాసులు పాల్గొన్నారు.

